ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 28, డిసెంబర్ 2025
www.prajajyothinews.com


# మాదాపూర్ శిల్పారామం లో చేనేత ఉత్పత్తుల సందర్శన



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామంలో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి. టెక్సాస్,యుఎస్ఏ నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు శ్రీలత సూరి శిష్య బృందం పరి పరి నీ పదమే,సూర్యాష్టకం, మీనాక్షి పంచరత్న, స్వాగతం కృష? ,భూదేవి వరాహ,ధనశ్రీ తిల్లాన అంశాలను కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మిత్రాంగన్ హైదరాబాద్ మహారాష్ట్ర అసోసియేషన్ వారి సాంస్కృతిక కార్యక్రమాలు లావని, గొందల్, మళ?ంబు , డోల్ తాషా అంశాలను కళాకారులందరూ అంబరీష్ లహంకర్ ఆధ్వర్యం లో ప్రదర్శించి మెప్పించారు.

వివరాలు 7లో..

వివరాలు 6లో..




## పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడం

# ఎన్టీఆర్ విద్యాసంస్థల లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వకారణం
- ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం ప్రస్తుతం విద్యార్థులకు శిక్షణ ఇస్తుండడం సంతోషంగా ఉంది

మొయినాబాద్ :డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి) పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడమే ఎన్టీఆర్ ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని.. రాజకీయంగా నాయకులు అకాల మరణంతో మృతి చెందిన పిల్లలు అనాథలు కాకూడదనే ఉద్దేశంతో ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి లు అన్నారు. శనివారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ సమీపంలో గల గండిపేట కుటీరం ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల్లో వార్షికోత్సవాన్ని ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ఆయన వేదికపై ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడమే ఎన్టీఆర్ విద్యాసంస్థల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు

వివరాల8లో..





## నాడు గ్రామ పంచాయితీ కార్మికురాలు నేడు అదే గ్రామ పంచాయతీకి సర్పంచ్

5లో..

## నేర ప్రవృత్తిని విడిచి సమాజంలో హుందాగా జీవించాలి

-బైండోవర్ షరతులు ఉల్లంఘిస్తే జైలుకే...రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వార్నింగ్

4లో..



## జీడిమెట్ల నివాసితుల నిరసన ఫాక్స్ సాగర్ నాలా వంతెన నిర్మాణ రూపకల్పనలో మార్పులు చేయాలని డిమాండ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి) జీడమెట్ల ప్రాంతంలోని షాపూర్ నగర్ నుంచి జీడమెట్ల మెయిన్ రోడ్ వరకు ఉన్న పైప్‌లైన్ రోడ్డుపై, ఫాక్స్ సాగర్ సర్‌ప్లస్ నాలా వెంబడి జిహెచ్ఎంసి చేపట్టిన ఈ పి సి కాంట్రాక్ట్ ప్రకారం ప్రతిపాదించిన వంతెన నిర్మాణ రూపకల్పనపై స్థానిక నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్ వెడల్పు ఇప్పటికే 60 అడుగులు ఉండగా, కొత్తగా ప్రతిపాదించిన వంతెనను 50 అడుగుల వెడల్పుతో డబుల్ బ్రిడ్జ్‌గా నిర్మించాల్సిన అవసరం లేదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. డబుల్ బ్రిడ్జ్‌కు

3లో..



## చౌరస్తాను విస్తీర్ణం చేయాలంటూ స్థానిక యువకుడి వినూత్న నిరసన ప్రదర్శన

## ఫిర్యాదులను పట్టించుకోవట్లేదని అర్ధనగ్న ప్రదర్శనకు దిగిన ఆర్ ఎన్ రాము



**షాద్ నగర్,డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ చౌరస్తాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ,చౌరస్తాను విస్తీర్ణం చేయాలంటూ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదని స్థానిక యువకుడు ఆర్ ఎన్ రాము శనివారం ప్లకార్డుల తో పాటు అర్ధనగ్న ప్రదర్శనకు దిగి ఆవేదన వ్యక్తంచేశాడు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రోడు విస్తరణ లేకపోవడంతో తరుచూ జరిగే ప్రమాదాలకు ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారని, ఇంకా ఎంతమంది ప్రాణాలు పోతే చౌరస్తాను విస్తరిస్తారని అధికారులను సూటిగా ప్రశ్నించారు. ఇటీవల పట్టణానికి చెందిన తండ్రి, కూతురు ఇదే చౌరస్తాలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో స్థానిక మున్సిపాలిటీ,ఆర్డీఓ కార్యాలయం,తశీల్దార్ కార్యాలయ%శీ%,మునిసిపాలిటీ రాష్ట్ర కార్యాలయాలలోని పలు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి నట్లు తెలిపాడు. సంబంధిత అధికారులను ఎన్నిసార్లు ప్రశ్నించినా ఫలితం శూన్యంగానే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించకుంటే భారీ ఉధృత పోరాటం చేస్తానని హెచ్చరించాడు.

## జిహెచ్ఎంసి లో విలీనమైన కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలి

### తెలంగాణ మున్సిపల్ సంగం (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి

### జిహెచ్ఎంసి లో విలీనమైన మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు ఇవ్వాలని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళకు వినతి పత్రం





**రాజేంద్రనగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి లో విలీనమైన కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ సంగం (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడం జరిగిందని,నూతనంగా శంషాబాద్ జోనల్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు అనేపు ప్రభు, శంషాబాద్ మండల ఏఐటిసియు సీనియర్ నాయకులు నర్రాగిరి, ఏఐటియుసి సీనియర్ నాయకులు యాదగిరి,శంషాబాద్ జిహెచ్ఎంసి జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ కే చంద్రకళకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జోనల్ కమిషనర్ కు కార్మికుల సమస్యల మీద వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటర్న్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన శంషాబాద్ జోన్ లో ఉన్నటువంటి ఆదిభట్ల, బడంగ్ పేట్, జల్ పల్లి, శంషాబాద్ సర్కిల్ లలో పనిచేస్తున్న కార్మికులందరికీ మున్సిపల్ వేతనాలు కాకుండా జిహెచ్ఎంసి పరిధిలో ఇస్తున్నటువంటి వేతనాలు అమలు చేయాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కమీషనర్ ను కోరారు. జోనల్ కమిషనర్ స్పందిస్తూ తప్పకుండా జిహెచ్ఎంసి మాదిరిగానే వేతనాలు అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు అమలు చేస్తామని చెప్పడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## నట్టల నివారణ మందులు సద్వినియోగం చేసుకోవాలి..!



**నందిగామ, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో శనివారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ మంకాల శ్రీశైలం హాజరై గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో వెటరినరీ డాక్టర్ సునీల్, ఉప సర్పంచ్ ఆవుల శివ శంకర్, ఖలేద్, గునుగుర్తి రాజశేఖర్, శ్రీను, ప్రవీణ్, ప్రకాష్, వెంకటయ్య, భాస్కర్, ప్రవీణ్, ప్రభాకర్, రాములు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ మెంబర్‌గా భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** పన్ను చట్టాలలో అపార అనుభవం కలిగిన ప్రముఖ సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్(జీఎస్టీఏటీ) జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులైనట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెంచ్ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో 2026 జనవరి 21న బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ పనితీరు మరింత బలోపేతం కానుందని బార్ అసోసియేషన్ సభ్యులు, భాగస్వాములు ధీమా వ్యక్తం చేశారు. ఆయనకు ఉన్న అనుభవం, న్యాయపరమైన పరిజ్ఞానం, పన్ను చట్టాలపై ఉన్న లోతైన అవగాహన రాష్ట్రంలోని జీఎస్టీ వివాదాలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రంగంలో దాదాపు నాలుగు దశాబ్దాల న్యాయపరమైన అనుభవం ఉన్న ఆయన 1987లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, అప్పటి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులతో పాటు వివిధ చట్టబద్ధమైన ట్రిబ్యునళ్లలో నిరంతరం ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు. పన్ను చట్టాలపై ఆయనకు ఉన్న అపారమైన జ్ఞానం, సంక్లిష్టమైన కేసులలో ఆయన ప్రదర్శించే వాదనల ద్వారా మంచి గుర్తింపు పొందారు.



## ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం




### -నార్సింగి జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

### -నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమోహన్ రెడ్డి

**రాజేంద్రనగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కల్పించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. నార్సింగి జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా శనివారం కృష్ణమోహన్ రెడ్డి మణికొండ మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కృష్ణమోహన్ రెడ్డి నార్సింగి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. నార్సింగి, మణికొండ, నేక్నాపూర్, గండిపేట, కోకాపేట ఐదు డివిజన్లతో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నార్సింగి జిహెచ్ఎంసి సర్కిల్ 45కు డిప్యూటీ కమిషనర్ గా కృష్ణమోహన్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. దాంట్లో భాగంగా నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా కృష్ణమోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ప్రజలకు ముఖ్యమైనవి రోడ్లు, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఈ మూడింటికి పెద్దపీట వేసి నిరంతరం పనిచేయడం జరుగుతుందని అన్నారు. త్వరలో సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, దానికి అనుగుణంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగి జిహెచ్ఎంసి సర్కిల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల నివాసితుల నిరసన ఫాక్స్‌సాగర్ నాలా వంతెన నిర్మాణ రూపకల్పనలో మార్పులు చేయాలని డిమాండ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)** జీడిమెట్ల ప్రాంతంలోని షాపూర్ నగర్ నుంచి జీడిమెట్ల మెయిన్ రోడ్ వరకు ఉన్న పైప్‌లైన్ రోడ్డుపై, ఫాక్స్ సాగర్ సర్‌ప్లస్ నాలా వెంబడి జిహెచ్ఎంసి చేపట్టిన ఈ పి సి కాంట్రాక్ట్ ప్రకారం ప్రతిపాదించిన వంతెన నిర్మాణ రూపకల్పనపై స్థానిక నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్ వెడల్పు ఇప్పటికే 60 అడుగులు ఉండగా, కొత్తగా ప్రతిపాదించిన వంతెనను 50 అడుగుల వెడల్పుతో డబుల్ బ్రిడ్జ్‌గా నిర్మించాల్సిన అవసరం లేదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. డబుల్ బ్రిడ్జ్‌కు బదులుగా, ఒకే 50 అడుగుల వెడల్పుతో నేరుగా (స్ట్రైట్ అలైన్‌మెంట్‌లో) వంతెన నిర్మిస్తే సరిపోతుందని వారు సూచిస్తున్నారు. ప్రస్తుత రూపకల్పన వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాస గృహాలు మరియు ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, ప్రతిపాదిత డిజైన్‌లో సర్వీస్ రోడ్డును కేవలం 4.5 మీటర్ల వెడల్పుకు పరిమితం చేయడం వల్ల సురక్షితమైన ద్విమార్గ వాహన రాకపోకలకు అవరోధం ఏర్పడుతుందని నివాసితులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఫైర్ ట్రక్కులు, అంబులెన్సులు, స్కూల్ బస్సులు వంటి అత్యవసర సేవల వాహనాలు వెళ్లడం అత్యంత కష్టతరంగా మారుతుందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి స్టీల్ గిర్డర్ బ్రిడ్జ్ నిర్మాణం వల్ల ప్రజాధనం వృధా కావడమే కాకుండా, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగి స్థానిక పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఫాక్స్ సాగర్ నాలా దిగువన సుచిత్ర జంక్షన్ వద్ద ఉన్న విధంగా, ఇక్కడ కూడా గ్రౌండ్ లెవల్ వద్ద సరళమైన వంతెనను నిర్మించి రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 600 అపార్ట్‌మెంట్ కుటుంబాల భద్రతతో పాటు, చుట్టుపక్కల ఉన్న చిన్న వ్యాపారాల జీవనాధారాన్ని దృష్టిలో ఉంచుకుని, జిహెచ్ఎంసిఅధికారులు వెంటనే స్పందించి ప్రభావిత నివాసితులతో బహిరంగ సభ నిర్వహించాలని, ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాతే వంతెన నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ అంశంపై స్పందించిన లిమల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి సంఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించి, వంతెన ప్రస్తుత రూపకల్పన వల్ల స్థానిక ప్రజలకు కలిగే ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకొని, నివాసితుల అభ్యంతరాలు మరియు సూచనలను శ్రద్ధగా వినడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, మాజీ కార్యవర్గ సభ్యులు ఎం. ఎస్. వాసు, జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్ ముదిరాజ్, సాయి ప్రతాప్, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు విజయందర్ రెడ్డి, సతీష్ చక్రవర్తి, అరవింద్, సతీష్ గౌడ్, ఎశ్వంత్, శ్రవణ్ బోస్, శ్యామ్ కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం 29వ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు చేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని గాజులరామారం డివిజన్ వెంకటాద్రి హిల్స్ (హెచ్ ఏ ఎల్ కాలనీ) లోని శ్రీ సత్యనారాయణ స్వామి లక్ష్మీ దేవస్థానం 29వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ దేవాలయం చాలా ప్రసిద్ధి చెందినదని, సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సత్యనారాయణ స్వామి దయ వల్ల సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, మరియు ఆలయ ధర్మకర్త గణేష్ సింగ్, సురేందర్ సింగ్, రాం నారాయణ, సుబ్బారాయుడు, వెంకట సుబ్బయ్య, యాదగిరి, రాజు పంతులు మరియు ఆలయ కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు

# హైదర్ నగర్ ను సమస్య రహిత డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## - కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, శానిటేషన్, హార్టికల్చర్, జలమండలి విభాగం, వీధిదీపాలు, విద్యుత్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కాలనీ లో పాదయాత్ర చేశారు. ఈ సందరరేగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు కాలనీ లో పర్యటించి, సమస్యలను తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హార్టికల్చర్ విభాగం దాసు, శానిటేషన్ విభాగం రమేష్, వీధిదీపాల విభాగం సుధాకర్, జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, సునీల్, విద్యుత్ లైన్ మెన్ పాండు, కాలనీ వాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో 13వ సంవత్సరం అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం రావినారాయణరెడ్డి నగర్ లో శ్రీరామ భక్తాంజనేయ స్వామి దేవాలయము నందు గోపి గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మండలం పూజ 13 వ సంవత్సరము మహా ఉత్సవము, బస్తీ స్వాములు, బస్తీ పెద్దలు, ఆధ్యారంలో జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు కార్పొరేటర్ గాజులరామారం రావుల శేషగిరిపాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జై ఏ సి ప్రెసిడెంట్ పీటల మల్లేష్, సాతాల గోపాల్, మురళీకృష్ణ, భాస్కర్, హనుమంతు నాయక్, ప్రసాద్ రెడ్డి, సోమేశ్ గురుస్వామి, మన్మథ గురుస్వామి, నగేష్ గురుస్వామి, జగదీష్ గురుస్వామి, శ్రీనివాస్ గురు స్వామి, వెంకటేష్ గురు స్వామి, వైకుంఠ గురుస్వామి, పాల్గొన్న గురుస్వామి, శ్రావణ్ గురు స్వామి, గోవింద్ గురు స్వామి, తిరుపతి గురు స్వామి, మల్లేష్ గురు స్వామి, ఎం. శ్రీనివాస్ గురు స్వామి, మహేష్ స్వామి, మణికంఠ స్వాములు, భజన బృందం రాజు, చక్రి, మల్లేష్, ఆంజనేయులు, జహంగీర్, ఈశ్వర్, రాజు, నాగరాజు, ప్రసాద్, తదితర స్వాములు పెద్దలు మహిళలు బస్తి వాసు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సమావేశం




## - నూతన జిల్లా స్థాయి కార్యకర్తగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన వేల్పుల శ్రీనివాస్ పటేల్

**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మేడ్చల్ జిల్లా కార్యనిర్వహక సమావేశం కీసర గుట్టలో జిల్లాస్థాయి కార్యవర్గ సభ్యులకు నియాగమాక పత్రాలను రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శిగా తెల్ల హరికృష? కి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యనిర్వక కార్యదర్శిగా పెరుమాల రాజ్ కుమార్ పటేల్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, కీసర మండల అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందరరేగా పర్వత సతీష్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రంలో ఉన్న మన కుల సభ్యులందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి రాజ్యధికార దిశగా తీసుకువెళ్లాలని కోరుతూ, జిల్లాలో ఉన్న నియోజకవర్గం లో డివిజన్ లో సమావేశాలను ఏర్పాటు చేస్తూ యువతలో చైతన్యవంతం తీసుకురావాలని కోరారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులను ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలి

## - వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజ కవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిది లోని మహంకాళి నగర్ ఆశా నగర్ హైటెన్సన్ లైన్ రోడ్డు లోని నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందరరేగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమా ణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాండు గౌడ్, పోశెట్టిగౌడ్, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి నగర్ లో స్థానిక సమస్యలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన



**బాలానగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ లో కాలనీకి అనుకొని ఉన్న ఔట్లెట్ వద్ద చెత్త పేరుకుపోవడంతో ఔట్లెట్ గుండా నీరు బయటికి పోకుండా కాలనీలోకి డ్రైనేజీ మురుగు నీరు రివర్స్ వస్తుందని స్థానిక వెలేఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ జలమండలి కార్మికులతో కలిసి పర్యటించడం శనివారం పర్యటించారు. ఔట్లెట్ వద్ద చెత్త పేరుకుపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని ఏఈ, జిహెచ్ఎంసి, ఏఈ రాధాకృష? తో ఫోన్లో మాట్లాడి వెంటనే జెసిబి పంపించి అవుట్లెట్ వద్ద చెత్త తీసివేయమని ఆదేశించారు. అనంతరం జలమండలి మేనేజర్ అనిల్ తో ఫోన్లో మాట్లాడి నాలా లోపలికి పోయే విధంగా మూడు లేదా నాలుగు పైపులు వేసి సమస్య పునరావృత్తం కాకుండా చూడాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ రిటర్నింగ్ వాళ్ పనులకు నిధులు మంజూరూ అ-య్యాయని అతి త్వరలో చేపల మార్కెట్ నుండి కేతాన్ బ్రిడ్జి వరకు రిటర్నింగ్ వాల్ పనులు కూడా ప్రారంభమవుతాయని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నగర్ వెలేఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీహరి చారి, ప్రధాన కార్యదర్శి అశోక్ చారి, సాయి రెడ్డి, రాము గౌడ్, శివ, మురారి, మోహిత్, ముజీబ్ తదితరులు పాల్గొనారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ముగ్గుల పోటీలు

### -కొమ్మిరి శెట్టి సాయిబాబా, తాడి బోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):**మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెలేఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ, తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది.దీనిలో భాగంగా శనివారం ఎం ఐ జి కాలనీలో గల ఇందిరా మహిళా భవనం నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా,ఫ్రెండ్స్ వెలేఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ... పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గరకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు.అని అన్నారు. ఈ పోటీలలో విజయలక్ష్మి రమ్య విజేతలను ఎంపిక చేశారు.ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు జ్యోతి ఫ్రెండ్స్ వెలేఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి,శివరామకృష? తదితరులు పాల్గొన్నారు

# నేర ప్రవృత్తిని విడిచి సమాజంలో హుందాగా జీవించాలి

### -బైండోవర్ షరతులు ఉల్లంఘిస్తే జైలుకే...రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వార్నింగ్



**బాలానగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** శాంతి భద్రతల పరిరక్షణకు సైబరాబాద్ పోలీసులు పటిష‘ చర్యలు చేపట్టారు. రానున్న నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో బాలానగర్ జోన్ పరిధిలో నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఆదేశాలు, డీసీపీ సురేష్ కుమార్ సూచనల మేరకు శనివారం బాలానగర్ డివిజన్ పరిధిలోని సనత్ నగర్, బాలానగర్ పోలీస్ స్టేషన్లకు చెందిన 23 మంది రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్ కూడా పాల్గొన్నారు.

**బైండోవర్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:**

ఈ సందరరేగా ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి రౌడీ షీటర్లను గట్టిగా హెచ్చరించారు. రౌడీ షీటర్లపై పోలీసు నిఘా నిరంతరం ఉంటుందని స్పష్టం చేశారు. బైండోవర్ అయిన నేరస్థులు ఎవరైనా సరే షరతులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, జైలుకు పంపడం ఖాయమని నొక్కి చెప్పారు. ఇంకా నేరాలకు పాల్పడినా, పునరావృతం చేసినా పీడీ యాక్టును నమోదుచేసి సిపి నుండి నగర బహిష్కరణకు ఉత్తర్వులకు వెనుకాడమని ఏసీపీ తెలిపారు. బైండోవర్ షరతులను ఉల్లంఘించిన రౌడీ షీటర్ అర్జున్ సింగ్‌ను ఇటీవల మిగిలిన బాండ్ఓవర్ కాలం వరకు రిమాండ్‌కు తరలించామన్నారు. ఎవరైనా బైండోవర్ షరతులు ఉల్లంఘిస్తే, మిగిలిన కాలానికి తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. అంతేకాక, పాత నేరాలలో పొందిన బెయిల్‌ను కూడా రద్దు చేస్తాం. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారి పట్ల ఉదారత చూపబోమని," ఏసీపీ నరేష్ రెడ్డి హెచ్చరించారు.

**మంచి నడవడికతో జీవించాలని సూచన:**

గతంలో నేరాలకు పాల్పడిన వారు ఆ ప్రవృత్తిని పూర్తిగా విడిచిపెట్టి, సమాజంలో మంచి నడవడికతో, హుందాగా జీవించాలని ఏసీపీ సూచించారు. వారి భవిష్యత్తును, కుటుంబాల సంతోషాన్ని దృష్టిలో పెట్టుకొని మారాలని పిలుపునిచ్చారు."మంచి ప్రవర్తనతో ఉంటే మీ కుటుంబాలు సంతోషంగా ఉంటాయి. దానితో పాటు సమాజంలో మీకు గౌరవం, గుర్తింపు పెరుగుతాయి," అని రౌడీ షీటర్లకు ఏసీపీ నరేష్ రెడ్డి హితవు పలికారు.

# నార్సింగి జిహెచ్ఎంసి సర్కిల్ పేరును మణికొండ సర్కిల్ గా మార్చాలి

### -20 వార్డులతో ఉన్న మణికొండ మున్సిపాలిటీ పేరు లేకుండా చేయడం అన్యాయం


### -మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)** నార్సింగి జిహెచ్ఎంసి సర్కిల్ పేరును మణికొండ సర్కిల్ గా మార్చాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విలీన ప్రక్రియ గందరగోళంగా ఉందన్నారు.20 వార్డులతో ఉన్న మణికొండ మున్సిపాలిటీనీ కేవలం రెండు డివిజన్ లు మణికొండ, నిక్నాపూర్ పేర్లతో పరిమితం చేశారు.18 వార్డుతో ఉన్న నార్సింగి మున్సిపాలిటీ విలీనం తర్వాత మూడు డివిజన్లతో కొనసాగిస్తూ, మణికొండ నిక్నాంపూర్ డివిజన్లను కలుపుకొని నార్సింగి సర్కిల్ గా ఏర్పాటు చేశారు.జనాభా ప్రాతిపదికన గతంలో ఉన్న మణికొండ మున్సిపాలిటీ నాలుగు డివిజన్ కి అవకాశం ఉండగా కేవలం రెండు డివిజన్లకే కుదించి పుప్పాలగూడ పేరే లేకుండా తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు జిహెచ్ఎంసి అధికారులు పునరాలోచించి నార్సింగి జిహెచ్ఎంసి సర్కిల్ గా ఉన్న పేరును మణికొండ సర్కిల్ గా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. మణికొండ పేరు దేశవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు, హోటల్స్, అమెరికన్ కౌన్సిలేట్, ఐ.టీ హబ్ కి దగ్గరగా ఉన్న కారణంగా మణికొండ ఇప్పటికే ప్రపంచ పటంలో నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు ఉన్న మణికొండ ని తీసుకువెళ్లి నార్సింగి సర్కిల్ గా మార్చడం అన్నది ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడమే. కావున ప్రస్తుతం ఉన్న నార్సింగి జిహెచ్ఎంసి సర్కిల్ పేరును మణికొండ జిహెచ్ఎంసి సర్కిల్ గా మార్చి మణికొండలో నూతనంగా నిర్మితమైన కార్యాలయంలో సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, మొహమ్మద్ ఆరిఫ్, భానుచందర్, షేక్ ఆరిఫ్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, దేవీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ కు తరలి వెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు

### -అక్రిడేషన్లపై వెలువరించిన జీవో 252 ను రద్దు చేయాలని వినతి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో రంగారెడ్డి కలెక్టరేట్ కు శేరిలింగంపల్లి జర్నలిస్టులు శనివారం భారీ ఎత్తున తరలి వెళ్లారు.శనివారం ఉదయం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సమావేశమైన జర్నలిస్టులు కొంగరకలాన్ లోని రంగారెడ్డి కలెక్టరేట్ కు ర్యాలీగా తరలి వెళ్లారు.అనంతరం రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా హాజరైన జర్నలిస్టులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నటియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ పాలసీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఓ నం.252 లోపభూయిష్టంగా ఉందని వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు కార్డుల సిద్ధాంతంతో జర్నలిస్టుల నడుమ చిచ్చు పెట్టే ప్రయత్నం మీడియా అకాడమీ లో ఉన్న పెద్దలు చేస్తున్నారని ఈ ప్రయత్నాన్ని తెలంగాణ జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లో సహించమని తేల్చి చెప్పారు.అక్రిడేషన్ల కుదింపుతో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు కనీస గుర్తింపును కూడా రద్దు చేస్తారా అని ప్రశ్నించారు.తెలంగాణ జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడానికి మరో పోరాటానికి టి యు డబ్ల్యూ జే సిద్ధమన్నారు.లోపభూయిష్టమైన జీవో 252 ను తక్షణమే ఉపసంహరించుకొని, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవో 239 ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టులు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే మరో పోరాటానికి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు సిద్ధంగా ఉన్నారని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



### జీవో 252 ను వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా

# కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ధర్నా

- టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందజేత
- అక్రిడిటేషన్ కార్డులను తగ్గిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం సమాచార శాఖ ఇటీవల విడుదల చేసిన జీవో 252 ద్వారా వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డు అయిన అక్రిడిటేషన్ కార్డ్ లు భారీ సంఖ్యలు తగ్గే ప్రమాదం ఉందని, వెంటనే జీవో 252 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై జీవో 252 కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టను నినాదాలు చేశారు. ధర్నా అనంతరం మీడియాతో టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయగా ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కార్డులు జారీ చేయకపోగా ఉన్న కార్డులను కోత విధించే విధంగా జీవో 252 విడుదల చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యక్ష ఉద్యమంలో భాగస్వాములైన జర్నలిస్టులకు నేడు అవమానం ఎదురవడం దురదృష్టకరమని అన్నారు. లక్ష జనాభా కు ఒక కార్డు చొప్పున హైదరాబాద్ అర్బన్ ఏరియాలో ఉన్న అతి పెద్ద నియోజకవర్గాలలో కేవలం ఒకే కార్డుతో జర్నలిస్టులు ఏ విధంగా న్యాయం పొందుతారో మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మీడియా అకాడమీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించిన అల్లం నారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విధివిధానాలను రూపొందించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా 23 వేల అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయించారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం 100 కోట్ల బడ్జెట్ను అసెంబ్లీ లో ప్రకటింప చేసి 42 కోట్ల రూపాయల నిధులను మీడియా అకాడమీ అకౌంట్లో జమ చేసిన చరిత్ర అల్లం నారాయణ దని అన్నారు. హెల్త్ కార్డులు ఇండ్ల స్థలాలు సాధించిన చరిత్ర అల్లం నారాయణ ఆధ్వర్యంలో పనిచేస్తున్న టి యు డబ్ల్యూ జే నాయకత్వాన్నిదని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎలాంటి సంక్షేమ పథకాలు తీసుకు రాకపోగా ఉన్న అక్రిడేషన్ లను కూడా కోత పెట్టి విధంగా జీవో తీసుకురావడానికి గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు యూనియన్ నాయకులమని చెప్పుకొని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తన పదవికి రాజీనామా చేసి జర్నలిస్టుల పక్షాన పోరాటానికి కలిసి రావాలని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల హక్కులను కాలరాయాలని చూస్తే ఏ ప్రభుత్వానికైనా వ్యతిరేకంగా పోరాటం చేయడానికి టీయూడబ్ల్యూజే సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శి పైల్ల విట్టల్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ జర్నలిస్టులు అవమానానికి లోను కావలసిన దుస్థితి నేడు దాపురించిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పోరాటం చేసిన తమలాంటి జర్నలిస్టులు కూడా శనివారం అక్కుల సాధన కోసం అని రోడ్లపై బైఠాయించి పరిస్థితి రావడం దానికి ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతటి ఉద్యమాలకైనా వెనుకాడేది లేదని విటల్ రెడ్డి తేల్చి చెప్పారు. ధర్నా అనంతరం కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్రీనివాస్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గాదం రమేష్,కోశాధికారి వెంకటేష్, రాష్ట్ర నాయకులు చందర్,జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి,యూనియన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ, శేర్లింగంపల్లి నియోజక వర్గం అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు కృష?, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సైదులు, షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కృష? తదితరులు పాల్గొన్నారు.



## పబ్బతి బాలకిషన్ గౌడ్ కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభినందనలు



**అబ్దుల్లాపూర్మెట్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో అబ్దుల్లాపూర్మెట్ మండలం చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించిన పబ్బతి బాలకిషన్ గౌడ్ ను భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శనివారం చిన్న రావిరాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాలకిషన్ గౌడ్ ను చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రతినిధి కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ప్రతినిధి మాట్లాడుతూ గ్రామ ప్రజల చల్లని ఆశీస్సులతో సర్పంచ్ గా గెలుపొందడం అభినందనీయమన్నారు, ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా వారి సమస్యలను విజ్ఞప్తులను పట్టించుకోని వారి మనసులో సుస్థిర స్థానం సంపాదించుకోవాలన్నారు. తాము జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేసుకునే అదృష్టం అందరికి రాదని ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని అదృష్టంగా భావించి గ్రామ రూపురేఖలను మార్చాలన్నారు. గ్రామ అభివృద్ధిలో తమ అండదండలు అన్నివేళలా ఉంటాయంటూ సర్పంచ్ బాలకృష? గౌడ్ కు ఆయన అభయమిచ్చారు.

## వెంకటేశ్వర నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ప్రమాణస్వీకారం

### బస్తిలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం..బస్తి ప్రజలకు నూతన కార్యవర్గం హామీ



**కూకట్ పల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల వెంకటేశ్వర నగర్ నూతన వెలేరే అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్, కోశాధికారిగా ఇ. అరవింద్, కార్యవర్గ సభ్యులు గౌరవ సలహాదారులు సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకటస్వామి సాగర్, భీమ్ రావు చేతుల మీదుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతినిధి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, సోములు, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్, రవి చందర్, మురళి, యాదగిరి, రమేష్ చారి, అశోక్, శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్దులు, సాయిరాం, నర్సింహా, చంద్ర సాగర్, సోమేశ్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ సర్కిల్ పేరు మార్చడానికి కారణాలు ఏమిటి చెప్పగలరా?

### - మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** హైద్రాబాద్ మొత్తం లో ఒక్క చందానగర్ సర్కిల్ పేరు ను ఎవరి కోసం మార్చారు?సర్కిల్ కార్యాలయాలన్నీ చందానగర్ లో పేరు మాత్రం మియపూర్? కొత్త సర్కిల్ గా మియపూర్ పేరు పెట్టడం ఎవరికి అభ్యతరం కాదు. కానీ చందానగర్ సర్కిల్ పేరును తీసివేయటాన్ని తీవ్రంగా కండిస్తున్నాం అని ఆమె అన్నారు. రాజకీయాలకు అతీతంగా నాయకులు స్పందిస్తారా ?లేరా?ప్రజాప్రతినిధుల అండతో పేరు మార్చడాన్ని కండిస్తున్నాం. స్థానిక ప్రజా ప్రతినిధులకు చందానగర్ సర్కిల్ పేరు తెసివేయట ానికి బాధ్యత వహిస్తారా? లేదా? కొంత మంది ప్రజాప్రతినిధ ంల(బినామిల)కోసమే పేరు మార్పు?దశాబ్దాకాలంగా ఉన్న చందానగర్ పేరు ని తీసివేయటం ఎవరి ప్రోద్బలంప్రజాప్రతినిధుల స్వలాభం కోసం అధికారులు పని చేయడం దారుణం. పార్టీలకు అతీతంగా నాయకులు అందరం స్పందించాలి అనిమాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు.

## నాడు గ్రామ పంచాయితీ కార్మికురాలు నేడు అదే గ్రామ పంచాయతీకి సర్పంచ్

- కల్వకోల్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా
- గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా
- కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ
- కల్వకోల్ గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ బక్కని రవి

**మహేశ్వరం, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి)**
నాడు గ్రామ పంచాయితీ కార్మికురాలు నేడు అదే గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా బక్కని లక్ష్మమ్మ కొలువు తీరారు. కల్వక ోల్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సందరరేగా కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ,కల్వకోల్ గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ తనయుడు బక్కని రవి మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సఫాయి కార్మికురాలుగా ఎన్నో సంవత్సరాల నుంచి పని చేసిందని నేడు ఇదే గ్రామపంచాయతీకి సర్పంచిగా గెలుపొందారు. రిజర్వేషన్ ఎస్సీ రావడంతో సర్పంచ్ గా పోటీ చేసి ఇదే గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా ఎన్నిక కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. సర్పంచ్ గా గెలవడం లక్ష్మమ్మ తనయుడు బక్కని రవికి ఎక్కడలేని సంతోషం కలిగింది. తాను చేసిన కష్టానికి ఫలితంగా దేవుడు ఈరోజు సర్పంచ్ గా చేశారని గెలిచిన అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని సర్పంచ్ అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ లక్ష్మమ్మ అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, కరెంటు, వాటర్, డ్రైనేజ్ ఇలా ఒక్కొక్క సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలను ఉత్తమ పాఠశాలల తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ కోరారు. సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు,మహిళలకు యువకులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా అభివృద్ధి చేయడానికి కూడా సహకరించాలని గ్రామ అభివృద్ధికి అందరం సహకారం చేసుకుంటూ అభివృద్ధి చేసుకుందామని గ్రామ ప్రజలను కోరారు.



## బోయినపల్లి సెంటర్ పాయింట్‌లో పగిలిన మంచినీటి పైప్‌లైన్

### - వృధాగా పోయిన వేల లీటర్ల నీరు అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**బోయినపల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి సెంటర్ పాయింట్ చౌరస్తాలో శనివారం తెల్లవారుజామున మిలిటరీకి సంబంధించిన మంచినీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో భారీగా నీరు వృధా అయింది. పైప్‌లైన్ పగిలిన కారణంగా ఆకాశమంచుల వరకు నీళ్లు పైకి ఎగసిపడటంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిసర ప్రాంతమంతా నీటితో నిండిపోయి చెరువును తలపించింది. ఇదివరకే పైప్‌లైన్‌లో లీకేజీ ఉందని ప్రజా జ్యోతిలో కథనం ప్రచురితమైంది. దానికి స్పందించిన సంబంధిత అధికారులు అప్పట్లో లీకేజీ మరమ్మతులు చేపట్టారు. అయితే ఆ మరమ్మతులు నాసిరకంగా జరగడం వల్లే శనివారం తెల్లవారుజామున మళ్లీ పైప్‌లైన్ పగిలి పోయిందన్న ఆరోపణలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనలో పెద్ద ఎత్తున మంచినీరు వృధా కావడంతో పాటు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ మరమ్మతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఎల్లంపేట్‌లో బిజెపి బలోపేతానికి పనిచేస్తాం



**మేడ్చల్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీలో బిజెపి విజయ దుందుభి మోగించేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తామని ఎల్లంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కంచుగంట మహేష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జగన్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎక్కల్ దేవి శ్రీశైలం యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిసి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన జిల్లా పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కంచుగంట మహేష్ మాట్లాడుతూ.. రానున్న పుర ఎన్నికల్లో ఎల్లంపేట్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేయడానికి నూతన కార్యవర్గం కంకణ బద్ధులై అహర్నిశలు పనిచేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో బిజెపిని పటిష్టంగా తయారు చేయడానికి పనిచేస్తామని పేర్కొన్నారు.

# పంతం నెగ్గించుకున్నా శివరాంపల్లి గ్రామస్తులు

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో శివరాంపల్లిని రాజేంద్రనగర్ డివిజన్‌లో కలిపిన అధికారులు
### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి సన్మానించిన శివరాంపల్లి గ్రామస్తులు



**రాజేంద్రనగర్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి డివిజన్ ల విభజనలో శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్ లో కలపడాన్ని వ్యతిరేకించిన గ్రామస్తులు ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్నారు. శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ వివిధ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లో కలపాలంటూ 300 లకు పైగా ఫిర్యాదులు రావడంతో అధికారులు శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లోకి అధికారులు కలిపారు. శివరాంపల్లి ని రాజేంద్రనగర్ లో కలపడాన్ని స్వాగతించారు. శివరాంపల్లి గ్రామాన్ని రాజేంద్రనగర్ లో కలపడానికి సహకరించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శనివారం గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, యాదిరెడ్డి, చంద్రమోహన్, శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బండారి శంకర్, దాసరి రమేష్, జీవన్ దాస్, సత్యనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, నరేందర్ రెడ్డి, చెన్నా రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, మోహన్ రావు, రామకృష? తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వరస్వామి

### - 12 కిలోల వెన్న, 14 కిలోల డ్రైఫ్రూట్స్‌తో ఆకట్టుకున్న ధనుర్మాస అలంకారం

**బోయినపల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** శ్రీ వేంకటేశ్వర స్వామివారిని భక్తులు తమ స్తోమతకు తగినట్టుగా కొలుస్తూ ఉంటారు. వెంకటేశ్వర స్వామికి సంబంధించిన ఏ ఆలయంలోనైనా పూజలు అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా ఆగమ శాస్త్రాల ప్రకారం నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శనివారం విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు పవన్, దీపక్, శ్రీధర్ స్వాములు 12 కిలోల స్వఛమైన వెన్నతో పాటు 14 కిలోల డ్రై ఫ్రూట్స్‌తో స్వామివారిని ఆకర్షణీయంగా అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. కోరిన కోరికలు తీర్చే భక్తుల పాలిట కొంగుబంగారంగా వేంకన్న ఇక్కడ పూజలు అందుకుంటున్నాడని భక్తులు విశ్వసిస్తున్నారు. ప్రత్యేక అలంకరణను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అలంకారప్రియుడైన శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేకంగా ఇష్టమైన శనివారం నాడు స్వామివారిని అత్యంత సుందరంగా అలంకరించడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది. ముఖ్యంగా ధనుర్మాసంలో భక్తులు సమర్పించే సీజనల్ ఫ్రూట్స్, పువ్వులు, ధాన్యాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరిస్తూ ఉంటారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆలయ అర్చకులను అభినందించారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా



ఆలయం తెల్లవారుజామున 2 గంటలకు తెరుచుకుని ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 3 గంటల 30 నిమిషాల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తామని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

# దుబ్బచర్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

### - దుబ్బచర్ల గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా
### - గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా
### - దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి)** దుబ్బచర్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి మాట్లాడుతూ దుబ్బచర్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామంలో ఉన్న సమస్యలు ఒకొకటిగా పరిష్కారం చేస్తూ గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, వాటర్, స్ట్రీట్, లైట్లు, అండర్ డ్రైనేజ్ అనేక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. దుబ్బచర్ల గ్రామ ప్రజలు నాపై నమ్మకం విశ్వాసం తో ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేస్తానని దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు.



# గంజాయి పై ఉక్కుపాదం మోపాలి

- గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- గంజాయి నిర్మూలనకు కంకణం కట్టుకున్న
- కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు



**మహేశ్వరం, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి)** కందుకూరు గ్రామంలో గంజాయి పై ఉక్కు పాదం మోపాలని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. కందుకూరు గ్రామంలో శుక్రవారం నాడు రాత్రి ఎస్ఓటి పోలీసులు గంజాయి అమ్ముతూ సేవిస్తున్న వారిని పట్టుకున్న కందుకూరు పోలీసులు ఈ విషయం తెలుసుకున్న కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు గంజాయి దొరికిన ప్రాంతాన్ని పరిశీలించి వారితో మాట్లాడారు. ఈ సందరరేగా సర్పంచ్ సరికొండ పాండు ఆందోళన వ్యక్తం చేస్తూ కందుకూరు గ్రామంలో (డ్రగ్స్) గంజాయి లేకుండా చేయాలని సర్పంచ్ అన్నారు. నేటి యువత గంజాయికి బానిసగా మారి తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారని వారిని నమ్మిన తల్లిదండ్రులు పరిస్థితి దారుణంగా తయారవుతుందని గ్రామంలో ఇలాంటి పరిస్థితి పునరావుతం కాకుండా అందరం కలిసికట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో గంజాయి పై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని గ్రామంలో ఎక్కడైనా గంజాయి సేవించిన అమ్మిన సమాచారం అందించాలని వీటిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు పోలీసులు కూడా ప్రత్యేకమైన నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సరికొండ పాండు కోరారు.

# గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తా

- సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన
- పోరండ్ల గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కిష్టయ్య




**మహేశ్వరం, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి)** పోరండ్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని పోరండ్ల గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కిష్టయ్య అన్నారు. పోరండ్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ సర్పంచ్ జయమ్మ కిష్టయ్య అన్నారు. పోరండ్ల గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు నా పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తారని సర్పంచ్ అన్నారు. గ్రామంలో డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని పోరండ్ల గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ సర్పంచ్ జయమ్మ కిష్టయ్య అన్నారు.

# సర్పంచుల ఆత్మగౌరవం కాంగ్రెస్ తోనే

- గత బిఆర్ఎస్ హయాంలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి శూన్యం
- చిన్న పల్లెకు రూ.5లక్షలు, పెద్ద పంచాయతీలకు రూ.10లక్షలు సీఎం రేవంత్ కానుక
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్



**మహేశ్వరం, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మరోసారి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మహేశ్వరం, కందుకూరు మండలాల సర్పంచులు కె ఎల్ ఆర్ ను కలిశారు. ఈ సందరరేగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు పలు సూచనలు చేశారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీ పంచాయతీకి రూ. 5 లక్షలు నుంచి రూ. 10 లక్షలు నిధులను ఎస్ డి ఎస్ నుంచి కేటాయించడం హర్షనీయమని కిచ్చెన్న అన్నారు. గత బీఆర్ఎస్, కేసీఆర్ హయాంలో సర్పంచులు నిధులు లేక చేసిన బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ ను, సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను ఆశీర్వాదించారని కె ఎల్ ఆర్ అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. మహేశ్వరం, కందుకూరు మండలాలకు అదనపు నిధులు తెచ్చేందుకు ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క గారితో మాట్లాడుతానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.



## మైనంపల్లి హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు



**బోయినపల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావును శనివారం ఉదయం మేడ్చల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఓల్డ్ బోయినపల్లి టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, కాంగ్రెస్ నేత నక్క ప్రభాకర్ పాల్గొన్నారు. మైనంపల్లి హనుమంతరావు నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. పార్టీ బలోపేతం దిశగా సమిష్టిగా పనిచేయాలని, కేడర్‌ను మరింత చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని నేతలు ఈ సందరరేగా అభిప్రాయపడ్డారు.

## మాదాపూర్ శిల్పారామంలో చేనేత ఉత్పత్తుల సందర్శన



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామంలో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి. టెక్సాస్,యుఎస్ఏ నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు శ్రీలత సూరి శిష్య బృందం పరి పరి నీ పదమే,సూర్యాష్టకం, మీనాక్షి పంచరత్న, స్వాగతం కృష? ,భూదేవి వరాహ,ధనశ్రీ తిల్లాన అంశాలను కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మిత్రాంగన్ హైదరాబాద్ మహారాష్ట్ర అసోసియేషన్ వారి సాంస్కృతిక కార్యక్రమాలు లావని, గొందల్, మళ?ంబు , డోల్ తాషా అంశాలను కళాకారులందరూ అంబరీష్ లహంకర్ ఆధ్వర్యం లో ప్రదర్శించి మెప్పించారు.

## ఉద్దెమర్రి శ్రీ విషు శివాలయంలో జరిగే వైకుంఠ ఏకాదశికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలి

### రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్



**శామీర్ పేట్, డిసెంబర్ 27,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపల్ ఉద్దెమర్రిలోని శ్రీ విషు? శివాలయంలో వైకుంఠ ఏకాదశికి ఉత్తర ద్వార దర్శనానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి దర్శనం చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. శనివారం ఉద్దెమర్రిలోని అతి పురాతణమైన అక్కన్న మాదన్నలు నిర్మించిన ఆలయంలో తన అల్లుడు డాక్టర్ శ్వేత శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు సందరరేగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న వైకుంఠ ఏకా దశిని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనానికి దేవస్థాన కమిటీ నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ప్రజలు, భక్తులు తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రభాకర్ గౌడ్ కుటుంబ సభ్యులు, మూడుచింతలపల్లి మున్సిపల్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, ఆలయ చైర్మన్ ప్రసాద్, విషు?గౌడ్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, రాజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు తుంకి వెంకటేష్, నర్సింలు,శ్రావణ్, జయాల పాండు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి ప్రాజెక్టు కాలువ ఆధునీకరణ పనులు

**- ఆయకట్టు రైతులకు ప్రభుత్వం పంట సెలవు దినం ప్రకటించింది**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):** కోట్ పల్లి ఆయకట్టు రైతులకు ప్రభుత్వం పంట సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. 1967లో స్థాపించబడిన కోట్ పల్లి ప్రాజెక్టు సంవత్సరాలుగా చిన్న చిన్న మరమ్మత్తులు, నిర్మాణ పనులు గురైంది కానీ అప్పటి నుండి ఆధునికరించబడలేదన్నారు. ఆధునీకరణ పనులకు కాంక్రీట్ సిమెంట్ లైనింగ్, గైడ్ వాల్స్ నిర్మాణం, నిర్మాణాల బలోపేతం అవసరం ఉందని ఆయన తెలిపారు. 2025-26 రబీ సీజన్ లో కుడి కాలువతో ప్రారంభించి, ప్రాజెక్టుకు ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర?యించిందని ఆయన తెలిపారు. కుడి కాలువలో 24 కిలో మీటర్ల పొడుగు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఆధునీకరణ పనులు నిరీ?త సమయంలో పూర్తి చేసి కాలువ యొక్క నీటిపారుదల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి అదేవిధంగా రైతు సమాజానికి దీరకాల ప్రయోజనం చేకూర్చేందుకు పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పనులు సులభతరంగా చేయడానికి కాలువలోకి నీటిని విడుదల చేయడం నిలిపివేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరి సాగు కోసం ప్రధానంగా కాలువ నీటిపై ఆధారపడిన కుడి కాల్వ కింద ఉన్న ఆయకట్టు రైతులకు ప్రభుత్వం పంట సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, 2025-26 యాసంగి సీజన్ కోసం వరి పంట సాగును నిలిపివేయాలని రైతులను జిల్లా కలెక్టర్ ఈ సందరరేగా అభ్యర్థించారు.

# పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు వెంటనే పూర్తి చేయాలి

**- డాక్టర్ మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌పై కుట్రలు మానేసి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. శనివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో కలిసి వికారాబాద్ పట్టణంలో పర్యటించిన అనంతరం ఎన్నెపల్లి లోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరైన సెంట్రల్ డ్రగ్ స్టోర్, డయాలసిస్ సెంటర్, డయాగ్నస్టిక్స్ సెంటర్, బ్లడ్ బ్యాంకులో ఇప్పటికీ ఫ్రిడ్జ్‌లు, బ్లడ్ సేకరణ పరికరాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రోగులు ప్రైవేటు ఆసుపత్రుల పాలవుతూ అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరు చేయించిన జనరేటర్ ఇప్పటివరకు రాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అలాగే సరైన పర్యవేక్షణ లేక వికారాబాద్ సాకేత్ నగర్ లో నిరుపయోగంగా మారిన జిమ్ పార్క్‌ను మరమ్మతులు చేసి వెంటనే ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను కోరారు. కేసీఆర్ హయాంలో అమ్మ ఒడి పథకం ద్వారా గరిణీలు, బాలింతలకు ఉచిత రవాణా, వైద్య పరీక్షలు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్ వంటి పథకాలు అమలు చేసి తల్లి బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, ప్రస్తుతం అవన్నీ పూర్తిగా కనుమరుగయ్యాయని విమర్శించారు. అలాగే కేసీఆర్ ప్రభుత్వంలో సుమారు రూ. 100 కోట్ల వ్యయంతో మంజూరైన రైల్వే బ్రిడ్జి పనులు రెండేళ్లు గడిచినా నత్త నడకన సాగుతున్నాయని, వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్‌లోని మూసీ నది జన్మస్థలాన్ని నిర్లక్ష్యం చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బిసి కమిషన్ మా జీ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్ పి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, క్యామ మల్లేశం తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడం

# ఎన్టీఆర్ విద్యాసంస్థల లక్ష్యం

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**- ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వకారణం**

**- ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం ప్రస్తుతం విద్యార్థులకు శిక్షణ ఇస్తుండడం సంతోషంగా ఉంది**





**మొయినాబాద్ :డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి)** పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడమే ఎన్టీఆర్ ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని.. రాజకీయంగా నాయకులు అకాల మరణంతో మృతి చెందిన పిల్లలు అనాధలు కాకూడదనే ఉద్దేశంతో ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి లు అన్నారు. శనివారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ సమీపంలో గల గండిపేట కుటీరం ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల్లో వార్షికోత్సవాన్ని ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ఆయన వేదికపై ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడమే ఎన్టీఆర్ విద్యాసంస్థల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 2005లో అప్పుడు పదవ తరగతి వరకు విద్యాసంస్థను ప్రారంభించడం జరిగిందని ట్రస్ట్ చైర్మన్ గా నార భువనేశ్వరి ఏర్పాటు అయ్యారన్నారు ఆ తర్వాత భువనేశ్వరి ఆధ్వర్యంలో మొక్కగా ఏర్పాటుచేసిన ఈ ట్రస్ట్ విద్యాసంస్థ నేడు వృక్షంగా ఇంటర్ డిగ్రీ తో ఎదగడం భువనేశ్వరుని అభినందించారు అదేవిధంగా ఈ విద్యాసంస్థల్లో 1620 మంది విద్యార్థులు విద్యను అభ్యసించుతుండడం ఎంతో ఆదర్శంగా ఉందని అన్నారు మహిళలు తమ కాళ్లపై నిలబడే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల్లో చదివి వెళ్లిన ఎంతోమంది విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నతమైన స్థానంలో ఉద్యోగాలు చేస్తుండడం ఐఏఎస్ ఐపీఎస్ జడ్జీలుగా ఉద్యోగాలు సంపాదించారని గుర్తు చేశారు. ఈ విద్యా సమస్యల చదువుతున్న ప్రతి విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో ఐఏఎస్ ఐపీఎస్ కోచింగ్ లో మంచి ఉద్యోగాలు సంపాదించిన వారిని చంద్రబాబు చేతుల మీదుగా నార భువనేశ్వరి కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ వెంకటేశ్వర్లు సి ఓ ఓ గోపి డి రామారావు ప్రిన్సిపల్ ఎస్ జె రెడ్డి. నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యుడు కంజర్ల భాస్కర్ అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్ తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల పోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తపల్లితిరుపతిరెడ్డి శ్రీహరి యాదవ్, కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గొడుగు



యాదయ్య. అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు నాయకులు పలువురు పాల్గొన్నారు.

**... గండిపేటకు వస్తుంటే చాలా గుర్తుకువస్తున్నాయి.. చంద్రబాబు.**

తెలుగుదేశం పార్టీ అంటే యువతను రాజకీయంగా ఎదిగేందుకు కృషిచేసిన కేంద్రం ఎన్టీఆర్ ట్రస్ట్ గండిపేట కుటీరమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు ఈరోజు గండిపేటకు వస్తుంటే ఆనాటి జ్ఞాపకాలు ఎన్నో గుర్తొస్తున్నాయని తెలిపారు తెలుగుదేశం పార్టీకి హెడ్ క్వార్టర్స్ రాజకీయ శిక్షణ కేంద్రం హిమాయత్ నగర్ కేంద్రంగా నిలిచిందని పేర్కొన్నారు 1997లో ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారని యువతను రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు అప్పుడు శిక్షణ కేంద్రం అయితే ప్రస్తుతం 2005లో విద్యను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు 2005 నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థ చిన్న మొక్కతో ప్రారంభమై అంచలంచలుగా ఎదుగుతూ వృక్షంగా ఎదగడానికి మూల కారణం ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వర్ అని ఆమెను ఆయన అభినందించారు అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ ప్రజలకు విద్య వైద్యం అందిస్తున్నామని అన్నారు ముఖ్యంగా దేశంలో మహిళలు ఎదగాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తు చేశారు మహిళలు తమ కాళ్ళపై నిలబడే విధంగా తయారు చేసేందుకే ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థ లు అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థ పది ఎకరాలలో ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాలతో పాటు ఇంటర్ డిగ్రీ ఐఏఎస్ ఐపీఎస్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని సూచించారు నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అన్ని రంగాలలో పాల్గొనేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు విద్యార్థులు అన్నిరంగాలలో ఆరితేరినప్పుడే దేశవిదేశాలలో స్వతంత్రగా తిరిగే అవకాశం ఉంటుందని మహిళల్లో భయం తొలగిపోయి తన కాళ్ళపై తాను నిలబడే విధంగా ఎదుగుతారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో జరుగుతున్న వార్షికోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రావడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులలో ఉత్సవాన్ని నింపిందని ఆమె పేర్కొన్నారు.

# నూతన సర్పంచిగా ఎన్నికై ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపిన దుర్గం చెరువు సర్పంచ్ లచ్చవ్వొల్ల లావణ్య మోహన్

**మోమిన్పేట్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి))**మోమిన్ పేట్ మండల పరిధిలోని దుర్గంచెరువు గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లచ్చవ్లవొల్ల లావణ్య మోహన్ మైనార్టీ సదర్ షరీఫ్ తోటి నాయకులు ఎస్సై అరవింద్ కు మర్యాదపూర్వకంగా కలవడం ఎస్సై మాట్లాడుతూ చిన్నతనంలో సర్పంచ్ గా గెలిచిగ్రామంలో మంచి పేరు తెచ్చుకోవాలని చెప్పడం జరిగింది అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి కులమత బేధాలు లేకుండా అన్నదమ్ము ఉన్న వాళ్ళు కలిసి మెలిసి ఉండాలని చెప్పారు ఎలాంటి గొడవలకు పాల్పడవద్దని ఆయన చెప్పడం జరిగింది శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై అరవిందు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణకు పరస్పర సహకారంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. మా సేవలు మీకు ఎప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు





# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్లక్ష్యంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం

## -ప్రాజెక్టు పూర్తయ్యే వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరిక





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని తప్పుబడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆమె మండిపడ్డారు. ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాలమూరు%--%రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును సుమారు 90 శాతం వరకు పూర్తి చేస్తే, మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. గ్రామగ్రామాన ప్రజలను చైతన్యపరుస్తూ, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈ ప్రాంత రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆమె తేల్చిచెప్పారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షనేతల పట్ల ఉపయోగిస్తున్న భాష అభ్యంతరకరమని విమర్శించారు. సీఎం తన పదవికి తగిన భాషలో మాట్లాడాలని సూచించారు. తన మాట తీరుపై ముఖ్యమంత్రి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మచ్చిరెడ్డి కిషన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యేలు మహేష్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత క్యామా మల్లేష్, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్‌తో పాటు శుభప్రద్ పటేల్, విజయ్ కుమార్, నాగేందర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.







షాబాద్ మండలం లోని వివిద్ద గ్రామాలలోని బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ అయినాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సందర్భం

# అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

## -ఇందిరమ్మ, రాజీవ్ కాలనీలో విస్తృత తనిఖీలు
## -భారీగా మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు





**తాండూరు డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:-** అక్రమంగా ఎవ్వరైనా వ్యాపారస్తులు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులో గల రాజీవ్ ఇందిరమ్మ కాలనీలలో శనివారం రోజు ఎస్సై విఠల్ రెడ్డి నేతృత్వంలోని పోలీసులు జరిపిన విస్తృత తనిఖీలలో భారీగా మద్యం లభించిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన చిన్నచిన్న వ్యాపార సముదాయాలలో అక్రమంగా మద్యం విక్రయించడంతోనే వేలపాల లేకుండా మద్యం సేవించి ఇతర ప్రజలను ఇబ్బంది కలిగించే విధంగా కొందరు వ్యక్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. రెండు ( రాజీవ్,ఇందిరమ్మ) కాలనీలలో అక్రమంగా మద్యం విక్రయించి (బెల్టు షాపులలో) సొమ్ము చేసుకుంటూ వారి లాభర్జన కోసం ఇతరులను ఇబ్బందికరంగా మార్చడం తగదన్నారు. శనివారం జరిపిన తనిఖీలో రాజీవ్ కాలనీకి చెందిన మాల వెంకటప్ప తండ్రి రామప్ప కు చెందిన బెల్టు షాపులో 71 బాటిళ్లలో గల మద్యం సుమారు 11.980 లీటర్లు స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. అలాగే సగ్గం నారాయణ తండ్రి శంకరయ్య కు చెందిన బెల్టు షాపులో 82 మద్యం బాటిల్లలో గల 13.240 లీటర్ల మద్యంను స్వాధీనపరచుకొని ఇరువురిపై చట్టరీత్యా కేసు నమోదు చేసామని చెప్పారు. ఇంకా ఎవరైనా అక్రమంగా బెల్టు షాపులను నిర్వహించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అడ్డగుట్టలో అయ్యప్ప స్వామి మహా పడిపూజల్లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి/సికింద్రాబాద్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట ప్రాంతంలో పలు చోట్ల నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమాలలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. మండపాల వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలకు శాంతి, సౌఖ్యం కలగాలని ఆకాంక్షించారు. భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు.



# మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే.గాడ్ బ్లెస్స్ యు అవినాష్

## అంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు

షాబాద్ :డిసెంబర్ 27(ప్రజాజ్యోతి) బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా అవినాష్ ను ప్రేమతో అతుక్కున్న కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల కోసం తపిస్తూ కష్టపడే నీకు ఎప్పుడు నా ఆశీస్సులు ఉంటాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలతో మరింత మమేకమై, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. కష్టపడ్డ వారికి ఫలితాలు ఉంటాయని పదవులు, హోదా వెతుక్కుంటూ వస్తాయన్నారు.

